బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి - దేవరపల్లి

బాలికపై ఓ తాపీమేస్త్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో సోమవారం వెలుగుచూసింది. ట్రెయినీ ఎస్‌పి వై.రిశాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి బాలిక (16) ఒంటరిగా ఉండటంతో అదే ప్రాంతానికి చెందిన తాపీమేస్త్రి తోట వెంకటరమణ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని రిశాంత్‌రెడ్డి తెలిపారు.

అచ్యుతాపురంలోని వికలాంగుల ఆశ్రమ పాఠశాలల మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న విశాల్

తూత్తుకూడిలో కాల్పులు ప్రభుత్వ వైఫల్యమే:విశాల్

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

తమిళనాడులోని తూత్తుకూడి స్టెరిలైట్ కంపెనీ కార్మికులపై కొద్దిరోజుల క్రితం జరిగిన పోలీసుకాల్పులు ప్రభుత్వ, నిఘా వైఫల్యమేనని సినీనటుడు విశాల్ అన్నారు. కష్టాల్లో ఉన్న కార్మికులు, ప్రజలు వీధుల్లోకి రావడం సహజమని, అలా వచ్చిన వారిపై కాల్పులు జరపడం సరికాదన్నారు. విశాఖ జిల్లా అచ్యుతాపురం బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీలో సోమవారం ఉదయం పర్యటించిన ఆయన మహిళా కార్మికులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో ముచ్చటించారు. పోలీసు కాల్పులను ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ సమర్థించిన విషయం విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా, తప్పును ప్రశ్నించడం, ప్రజలకు మంచి చేయాలనుకొనేవాళ్లు రాజకీయ నాయకులని, ఆ పని తాను ఎప్పట్నుంచో ప్రారంభించానని చెప్పారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ తరహా వాతావరణం కల్గిన బ్రాండిక్స్ కంపెనీలో వేల సంఖ్యలో మహిళలు పనిచేయడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.

వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్ల ప్రారంభం

అచ్యుతాపురంలోని వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో బ్రాండిక్స్ ఇండియా సిఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను విశాల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వికలాంగులమని మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఉండాలని, సహాయ సహకారాలు అందించాలని కోరారు.

కదం తొక్కిన అన్నదాతలు

- ఐదు పాదయాత్రలూ కర్నూలుకు చేరిక
- సంఘాలు, ప్రజల ఘన స్వాగతం
- కలెక్టరేట్ వద్ద మహాధర్నా
- ప్రాజెక్టులు సాధించి తీరుతాం
- ఎస్.మల్లారెడ్డి, ఎంఎ గఫూర్ స్పష్టీకరణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టుల సాధన కోసం రైతులు కదం తొక్కారు. ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఐదో తేదీ నుంచి జిల్లాలో ఐదు బృందాలు పాదయాత్రలు చేపట్టాయి. ఈ బృందాలన్నీ సోమవారం కర్నూలుకు చేరుకున్నాయి. బృందాలకు ప్రజాసంఘాల, వివిధ రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. బళ్లారి చౌరస్తా ఫ్లైఓవర్ పైనుంచి, బస్టాండ్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పైనుంచి చిన్న వ్యాపారులు, హమాలీలు, మోటార్ వర్కర్స్ పూలవర్షం కురిపించారు. మహిళలు పాదయాత్ర వారం రోజులకుపైగా నడిచిన నాయకులకు వీరతిలకం దిద్ది హారతి పట్టారు. అనంతరం నగరంలో వేలాది మంది రైతులతో కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన చేపట్టారు. గంటకుపైగా కర్నూలు నగరంలో రాకపోకలు స్తంభించాయి. ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. రైతుల నినాదాలతో నగరం దద్దరిల్లింది. ప్రదర్శనకు అగ్రభాగాన సారంపల్లి మల్లారెడ్డి, ఎంఏ.గఫూర్, పెద్దిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, టి.షడ్రక్ నడిచారు. కలెక్టరేట్ ఎదుట రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు.

ధర్నాలో సాగునీటి ప్రాజెక్టుల సాధన పోరాటం అంతం కాదని, ఇది ఆరంభం మాత్రమేనని ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ గఫూర్ హెచ్చరించారు. ప్రభుత్వాన్ని గద్దెదించయినా సాగు నీటి ప్రాజెక్టులను సాధించుకుంటామని, ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడమని స్పష్టం చేశారు. ఇందుకు రైతులతోపాటు కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు.

మహాధర్నాకు హాజరయిన రైతులకు అభివాదంచేస్తున్న సారంపల్లి మల్లారెడ్డి, ఎంఏగఫూర్, పి, పెద్దిరెడ్డి, రైతు సంఘాలు, పార్టీల నాయకులు

మహాధర్నాకు వివిధ పార్టీల, సంఘాల మద్దతు

ఈ మహాధర్నాకు కాంగ్రెస్, సిపిఐ, జనసేన, వైసిపి, రాయలసీమ సాగునీటి సాధన సమితి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ధర్నా శిబిరం దగ్గరకు డిఆర్‌ఒ శశిదేవి వచ్చి వినతి పత్రం స్వీకరించారు. ఈ సమస్యలన్నిం టినీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీఇచ్చారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు టి.రమేష్ కుమార్, సీనియర్ నాయకులు కె.ప్రభాకర్‌రెడ్డి, టి.షడ్రక్, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నిర్మల, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామన్న, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి. ఆనంద్‌బాబు, ఎపి రైతుసంఘం నాయకులు కె.జగన్నాథం, బిసి సంఘం నాయ కులు ఆనంద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల వల్ల కాంట్రాక్టర్లే లాభపడ్డారు - ఎస్.మల్లారెడ్డి

ధర్నానుద్దేశించి ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.40 వేల కోట్లకుపైగా ఖర్చు చేసిందని, రైతులకు ఉపయోగపడకుండా కాంట్రాక్టర్లు లాభ పడ్డారని విమర్శించారు. పట్టిసీమ ప్రాజెక్టు అలాంటిదేనన్నారు. తుంగభద్ర నది నుంచి ప్రతేడాదీ దాదాపు 90 టిఎంసిలు దిగువకు వెళ్తోందని తెలిపారు. గుండ్రేవుల ప్రాజెక్టును, వేదవతిపై ఎత్తిపోతలను పూర్తి చేస్తే నీరు వృథా కాదని, కర్నూలు సస్యశ్యామలం అవుతుందని వివరించారు.

హామీని అమలు చేయని ముఖ్యమంత్రి - ఎంఎ గఫూర్

సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎంఏ.గఫూర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆగస్టు 15న జిల్లాకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులతోపాటు హంద్రీనీవా వెంట ఉండే చెరువులను నీటితో నింపుతామని విస్మరిం చారని విమర్శించారు. ముఖ్యమంత్రి డ్యాష్ బోర్డులో రాయలసీమ కరువు కనిపించదా అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి కెఇ.కృష్ణమూర్తి సొంత నియోజకవర్గం పత్తికొండలో సాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేని ఆయనకు ఆ పదవి ఎందుకని ప్రశ్నించారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వంతో చర్చలెందుకు జరపరన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టులను చేపట్టి పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com
(CIN: L24239AP2005PLC047518)

NOTICE

Notice is hereby given that the Thirteenth Annual General Meeting ("AGM" or "Meeting") of the Members of M/s. Laurus Labs Limited ("The Company") will be held on Thursday, July 5, 2018 at 03.00 pm in Oyster Hall, Waltair Club, Opp. Government Circuit House, Siripuram, Visakhapatnam - 530 003.

Notice of the Meeting setting out the ordinary and special business to be transacted at the Meeting together with the Annual Report of the Company for the Financial Year 2017-18 which inter-alia comprises Audited Standalone and Consolidated Financial Statements for the year ended March 31, 2018, Auditors' and Directors' Reports thereon, Corporate Governance Report etc. have been sent to the members, whose names appear in the Register of members/depositories as at closing hours of business on Friday, June 1, 2018. The said Notice and Annual Report have been sent **by e-mail** to those members who have registered email address with the Company/Depository Participant(s) and **by courier** to those members who have not registered their e-mail address with Company / Depository Participant(s).

The Notice and Annual Report can also be downloaded from our website: www.lauruslabs.com. All the documents pertaining to the items of business to be transacted at the AGM are available for inspection at the Corporate Office of the Company during business hours on any working day up to the date of AGM.

A member entitled to attend and vote at the AGM is entitled to appoint a Proxy to attend and vote on a poll instead of himself and the Proxy need not be a member of the Company. The instrument of Proxy in order to be effective must be deposited at the Registered Office of the Company, duly completed and signed, not less than 48 hours before the commencement of the meeting. Proxies submitted on behalf of Companies, Societies etc., must be supported by an appropriate resolution/authority as applicable.

In compliance with the provisions of Sec.108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management & Administration) Rules, 2014, as amended, and Regulation 44 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company is pleased to provide its members the facility to exercise their right to vote through electronic voting system on the items of business set out in the Notice of the 13th AGM to be held on July 5, 2018. The members may cast their votes using an electronic voting system from a place other than the venue of the Meeting (remote e-voting). The remote e-voting will commence at 09.00 am on July 2, 2018 and will end at 05.00 pm on July 4, 2018. The remote e-voting will not be allowed beyond the aforesaid time and date and the remote e-voting module after 5 pm on July 4 2018 will be disabled by Karvy Computershare Private Limited ("Karvy"), the agency engaged by the Company to provide e-voting facility to the members. A person, whose name appears in the Register of Members/Beneficial Owners as on the cut-off date i.e. Friday, June 29, 2018, only shall be entitled to avail the facility of remote e-voting/voting at the meeting. The Register of Members and Share Transfer Books of the Company will remain closed from July 2, 2018 to July 5, 2018 (both days inclusive) for the purpose of payment of dividend.

Any person who becomes member of the Company after dispatch of the Notice of the Meeting and holding shares as of the cut-off date may obtain User ID and password inter alia sending a request at einward.ris@karvy.com or may call Karvy's toll free number 18003454001. The detailed procedure for obtaining User ID and password is also provided in the Notice of the meeting which is available on Company's website and Karvy's website. If the member is already registered with Karvy for e-voting, he can use his existing User ID and password for casting the vote through remote e-voting.

The communication relating to remote e-voting inter alia containing User ID and password has been sent to the members along with Notice of the Meeting.

The members who have cast their vote by remote e-voting may attend the meeting but not be entitled to cast their vote again.

The facility for voting through polling paper shall be made available at the meeting and members attending the Meeting who have not cast their vote(s) by remote e-voting will be able to exercise their right to vote at the Meeting.

The contact details for addressing e-voting queries/grievances are as follows:
Shri KS Reddy, Asst. General Manager, Karvy Computershare Private Limited, Karvy Selenium Tower B, Plot No.31-32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad - 500 032; Phone No.+91-40-67161700; Toll-free No.1800-3454-001; E-mail:einward.ris@ karvy.com

By Order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : 12.06.2018

Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary & Compliance Officer

టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యత

ఆర్థికశాఖ మంత్రి యనమల
ముగిసిన మసులా బీచ్‌ఫెస్టివల్

ప్రజాశక్తి - మచిలీపట్నం

రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. కృష్ణాజిల్లా మంగినపూడి బీచ్‌లో మసులా బీచ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో 1000 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని టూరిజం అభివృద్ధి ప్రాంతంగా గుర్తించామన్నారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, విల్లేజ్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 200 టూరిజం ప్రాజెక్టులు చేపట్టామన్నారు. తద్వారా ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో రూ.15 కోట్లు పెట్టుబడులు సాధించినట్లు తెలిపారు. బీచ్ రోడ్డు అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ, కాకినాడ బీచ్‌ల కంటే ఇక్కడ టూరిజం అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రతి ఏడాది బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2019లో ఎన్నికలకు ముందే ఓడను కూడా తీసుకొచ్చే లక్ష్యంతో ఉన్నామన్నారు. రైతులకు నచ్చజెప్పి భూసేకరణ విజయవంతం చేసి జులైలో ముఖ్యమంత్రి చేత పోర్టు పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన క్రీడల శాఖామంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.13 కోట్లతో ఐదు కిలోమీటర్ల మేర బీచ్ రోడ్డును డబుల్ లైన్‌గా అభివృద్ధి చేశామన్నారు. బందరు పోర్టు భూముల కోసం రైతులకు ఎకరానికి రూ.22 లక్షలు నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ బందరు ఖ్యాతి ఈ ఫెస్టివల్ ద్వారా అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందన్నారు. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఫెస్టివల్‌కు లక్షలాది మంది వచ్చి ఆనందంగా గడిపారన్నారు. 100 అడుగుల దోసె గతంలోని రికార్డులను అధిగమించిందన్నారు. శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.విజయకృష్ణన్, ముడ విసి విల్సన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు అనూప్ రూబెన్స్ సినీ గీతాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

సభలో మాట్లాడుతున్న మంత్రి యనమల

గిన్నీస్ రికార్డులో 100 అడుగుల దోసె

మంగినపూడి బీచ్‌లో మూడు రోజులుగా జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్ నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన 20 మంది 100 అడుగుల దోసెను వేసి గిన్నీస్ రికార్డులో నమోదయ్యేలా చేశారు. గతంలో 64 అడుగుల దోసె రికార్డును మసులా బీచ్‌ఫెస్టివల్‌లో 100 అడుగుల దోసె అధిగమించింది. ఈ దోసెను చూడటం కోసం పర్యాటకులు ఎగబడ్డారు. అయితే సోమవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో కురిసిన భారీవర్షం మసులా బీచ్ ఫెస్టివల్‌లో పర్యాటకులకు అవరోధంగా మారింది. ముగింపు రోజు కావడంతో వేలాది మంది తరలివచ్చారు. చిన్నపిల్లలతో విచ్చేసిన వారు అవస్థలు పడక తప్పలేదు. అయితే వర్షం తగ్గిన తర్వాత కూడా బీచ్‌లో పర్యాటకులు సంఖ్య భారీగానే కనిపించింది.

ఇంజనీరింగ్‌లోనైనా... మెడికల్‌లోనైనా, ఐఐటిలోనైనా... నీట్‌లోనైనా...
సక్సెస్‌కు నిర్వచనం శ్రీగాయత్రి
ఐఐటియన్ అవ్వాలనే కలను నిజం చేస్తుంది
డాక్టర్ అవ్వాలనే లక్ష్యాన్ని నెరవేరుస్తుంది!!

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ, నీట్‌లోనూ అద్భుత విజయాలు సాధించిన మా విద్యార్థులకు, మమ్మల్ని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు మా శుభాభినందనలు. అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికీ మా శుభాకాంక్షలు.

మారిన నేటి ఇంటర్ విద్యావిధానానికి చిరునామా

SRIGAYATRI
EDUCATIONAL INSTITUTIONS
www.srigayatri.com / Cell: 9581991018/1019
Hyderabad • Madhapur Cell:9581991267 / 1286
• Miyapur Cell:7660013454 / 3455

NEET-2019
Classes from : 18-06-2018

• Hyderabad • Vijayawada • Vizag • Guntur • Kurnool • Kadapa • Tirupati • Nellore • Karimnagar

సముద్రంలో మునిగి ఇద్దరు మహిళల మృతి

మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

కాకినాడ రూరల్ సూర్యరావుపేట ఎన్‌టిఆర్ బీచ్‌లో సముద్ర స్నానానికి దిగి, మునిగిపోవడంతో సోమవారం ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మరొక మహిళ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం.. సామర్లకోట మండలం మేడపాడుకు చెందిన మేడిశెట్టి కృష్ణవేణి (27), జంపా సంగీతలక్ష్మి (23), మేడిశెట్టి దుర్గ, మరో ఇద్దరు మహిళలు, పిల్లలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్‌టిఆర్ బీచ్‌లో స్నానానికి దిగారు. అందరూ సరదాగా ఆడుతూ పాడుతూ గడిపారు. స్నానం చేసేందుకు ముగ్గురు మహిళలు సముద్రంలోకి వెళ్లారు. కెరటం వారిని లోనికి లాగివేయడంతో ఒక్కసారిగా ముగ్గురూ కేకలు వేశారు. ఒడ్డున ఉన్న మహిళలు తమ వారిని రక్షించాలంటూ కేకలు వేశారు. స్థానిక మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టి కొద్దిసేపటికి ముగ్గురు మహిళలనూ బయటికి తీసుకొచ్చారు. వీరిని ట్రస్ట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మేడిశెట్టి కృష్ణవేణి, జంప సంగీత మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. కృష్ణవేణి చెల్లెలు దుర్గ చికిత్స పొందుతోంది. ఆమె నీళ్లు తాగడం వల్ల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

తిరుమలలో ఏనుగులు హల్‌చల్

ప్రజాశక్తి-తిరుమల

తిరుమల శ్రీవారి పాదాల వద్ద సోమవారం ఉదయం గంటసేపు ఏనుగుల మంద హల్‌చల్ చేసింది. ఉదయం 6.30కు ఐదు ఏనుగులు రోడ్డుపైకి రావడాన్ని గమనించిన వాహనదారులు వెంటనే విజిలెన్స్ అధికారులకు సమాచారం చేరవేశారు. ఫారెస్టు అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు వంద వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. వాహనదారులు హార్లను మోగిస్తూ వెళ్లాలని అధికారుల సూచించారు. దీంతో ఏనుగుల గుంపు అటవీ మార్గంలోకి తిరిగి వెళ్లిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల విభాగం
స్వల్పకాలిక టెండర్ నోటీసు

నం.6/ఇఇ(అర్&బి)/ఒజిఎల్/2018-19 తేది:07.06.2018
ఒంగోలు, ప్రకాశం జిల్లాలో అర్.హెచ్.ఎస్ క్వార్టర్స్‌లో పంప్ షెడ్‌లు, బెంజిన్ యొక్క ఖర్చు మరియు సరఫరా యొక్క నిర్వహణ కొరకు సీల్డు టెండర్ల్ కోరడమైనది. అంచనా విలువ: 4 పనులకు రూ.3.50 లక్షలు. టెండర్ షెడ్యూల్ కొరకు దరఖాస్తుల స్వీకరణ తేది: 14.6.2018 నుండి 20.6.2018న 5గం.ల వరకు. టెండర్ల స్వీకరణకు తేది: 14.06.2018 నుండి 21.6.2018న 3గం.ల వరకు. టెండర్‌లు తెరుచుటకు తేది: 21.6.2018న 3.30 గం.లకు. వివరాలను దిగువసంతకందారుడి నుండి పొందవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
అర్&బి డివిజన్, ఒంగోలు

DIPR No.735/CL/ADVT/1/1/2018-19